PRGI REGN NO: APTEL/26/A3695

నేటి మినిట్ టు మినిట్

తెలుగు దిన పత్రిక

NETI MINUTE TO MINUTE

TELUGU DAILY

సంపుటి: 01 సంచిక :149 ఎడిషన్ : అనంతపురము మరియు సత్యసాయి జిల్లా, తేది : శనివారం -14 నవంబర్ 2026, పేజీలు -4 వెల 1/-

VOLUME:01 ISSUE:149 EDITION: ANANTHAPURAMU, SATHYA SAI DIST. DATE: SATURDAY 14 NOVEMBER 2026 PAGES: 04 RS:01/

ఎంఒయులు ఆచరణలోకి రావాలి

విశాఖ, 13(నేటి మినిట్ టు మినిట్): పెట్టుబడులు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా ఆచరణ రూపం దాల్చాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. 'కలిసి పనిచేద్దాం.. కలిసి ఎదుగుదాం.. సంపదను పంచుకుందాం' అనే విధానంతో ముందుకు సాగాలని సూచించారు. విశాఖలో రెండు రోజుల పాటు మిగతా2లో...

సీఐఐ సదస్సు ముగింపులో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్



రూ.3 లక్షల కోట్లతో ఏపీలో రహదారుల అభివృద్ధి

విశాఖ, 13(నేటి మినిట్ టు మినిట్):ఆంధ్రప్రదేశ్‌లో సుమారు రూ.3 లక్షల కోట్లతో రహదారి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపడుతున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సిఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 2014లో రాష్ట్రంలో 4,100 కిలోమీటర్లుగా ఉన్న జాతీయ రహదారుల నెట్‌వర్క్ ప్రస్తుతం 8,700 కిలోమీటర్లకు పెరిగిందన్నారు. రూ.14 వేల కోట్లతో మిగతా2లో...

- సిఐఐ సదస్సులో వెల్లడించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



ఘనంగా జాతీయ క్రీడా పురస్కారాల ప్రదానం

- 15 మంది క్రీడాకారులకు అర్జున అవార్డులు అందజేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ,నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, కోచ్‌లకు అందించే జాతీయ క్రీడా పురస్కారాలు–2025 ప్రదానోత్సవం శుక్రవారం రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు అవార్డులు అందజేసి సత్కరించారు. మొత్తం 15 మంది క్రీడాకారులు అర్జున అవార్డులు అందుకున్నారు.డెకాథ్లాన్ అథ్లెట్ తేజస్విన్ శంకర్, ఫిడే మిగతా2లో...

పెట్టుబడులకు శాశ్వత భరోసా.. ప్రత్యేక రక్షణ చట్టం!

● ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక ఒప్పందాలకు ఢోకా ఉండకూడదు ● పెట్టుబడిదారుల ప్రయోజనాలకు చట్టబద్ధమైన రక్షణ ● త్వరలో అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతాం ● పెట్టుబడుల రాయితీలకు ఎస్క్రో ఖాతాల ఏర్పాటు ● విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన



విశాఖ, 13(నేటి మినిట్ టు మినిట్): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు శాశ్వత భరోసా కల్పించేందుకు ప్రత్యేక పెట్టుబడుల రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విధానాలు మారడం, గతంలో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయడం లేదా వాటిలో ఏకపక్షంగా మార్పులు చేయడం వల్ల పెట్టుబడిదారులు ఇబ్బందులు ఎదుర్కోకూడదని స్పష్టం చేశారు. పెట్టుబడులకు చట్టబద్ధమైన భద్రత కల్పించడం ద్వారానే పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. విశాఖపట్నంలో జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మిగతా2లో...



మురసు తుపాను నష్టం రూ.2,484 కోట్లు

- కేంద్ర బృందానికి వివరించిన విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్

అమరావతి, 13(నేటి మినిట్ టు మినిట్): మురసు తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రూ.2,484.43 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని అంతర్ మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం శుక్రవారం తాడేపల్లిలోని విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా మిగతా2లో...

తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నగారా

- ఈ నెల 26న తొలి విడత పోలింగ్.. అదే రోజు ఓట్ల లెక్కింపు



వినోద రంగంలో యువతకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు

సినిమా, సంగీతం, యానిమేషన్, గేమింగ్‌లో నైపుణ్యాభివృద్ధి: మంత్రి నారా లోకేష్



విశాఖ,నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): వినోద రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. సినిమా, సంగీతం, యానిమేషన్, గేమింగ్ వంటి రంగాల్లో యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. విశాఖలో జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడారు. సంగీత దర్శకులు, సినీ రంగంలోని ప్రముఖ నిపుణుల సహకారంతో శిక్షణ కార్యక్రమాలను రూపొం దిస్తామని చెప్పారు. సంగీత శిక్షణ కోసం ప్రముఖ సంగీత దర్శకుడు తమన్‌తో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోనూ మరో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందన్నారు. దర్శకత్వం, సినిమాటోగ్రఫీ, సంగీతం తదితర విభాగాల్లో యువతకు నిపుణుల ద్వారా శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని యువతకు కొత్త అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ వివరించారు. కృత్రిమ మేధ వంటి సాంకేతికతను శిక్షణలో భాగం చేస్తామని తెలిపారు. యువత లక్ష్యాలను నిర్దేశిం చుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచిం చారు. భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయం రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా మారుతుం దని, హైదరాబాద్ విమానాశ్రయం కంటే పెద్ద స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత రాజకీయాల్లోకి రావాలని, వ్యవస్థలోని సమస్య లను విమర్శించడమే కాకుండా వాటి పరిష్కా రంలోనూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అస్సాంలో ఘోర రోడ్డు ప్రమాదం..

● 23 మంది మృతి

● ట్రక్కును ఢీకొన్న మినీ బస్సు.. ఏడుగురికి గాయాలు



మోదీతో బహిరంగ చర్చకు రాహుల్ సవాల్

ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందని ఆరోపణలు

నా దగ్గర ఆధారాలున్నాయి.. ముఖాముఖి చర్చకు సిద్ధం

కాంగ్రెస్ నేత వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ



న్యూఢిల్లీ,నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): ప్రధాని నరేంద్ర మోదీ తన ఫోన్‌ను ట్యాప్ చేయిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలన్నీ ఫోన్‌లోనే ఉన్నాయని వెల్లడించారు. శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో నిర్వహించిన 'ఆస్క్ మీ' కార్యక్రమంలో నెటిజన్ల ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను పైకెత్తి చూపిస్తూ, తనపై నిఘా ఉన్న విషయం ప్రధానికి కూడా తెలుసని పేర్కొన్నారు.ప్రధాని మోదీ మిగతా2లో...

పెట్టుబడులకు శాశ్వత భరోసా.. ప్రత్యేక రక్షణ చట్టం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ కీలక ప్రకటన చేశారు.పెట్టుబడిదారుల రక్షణకు సంబంధించిన చట్టం రూపకల్పనపై ఇప్పటికే ప్రాథమిక నివేదిక సిద్ధం చేసినట్లు చంద్రబాబు వెల్లడించారు. దీనిపై పారిశ్రామికవేత్తల అభిప్రాయాలను సేకరించి, త్వరలో జరగనున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో బిల్లును ప్రవేశపెడతామని చెప్పారు. రాష్ట్ర శాసనసభలో ఆమోదం పొందిన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని వివరించారు. ఈ చట్టాన్ని జాతీయస్థాయిలో అమలు చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను కోరినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకే విధమైన పెట్టుబడుల రక్షణ వ్యవస్థ ఉంటే అంతర్జాతీయ సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు మరింత ఆసక్తి చూపుతాయని అభిప్రాయపడ్డారు.**ప్రభుత్వాలు మారినా ఒప్పందాలకు రక్షణ**పరిశ్రమలకు కేటాయించిన భూములు, మంజూరు చేసిన రాయితీలు, అనుమతులు, ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలకు ఈ చట్టం ద్వారా రక్షణ కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఒకసారి ప్రభుత్వం పెట్టుబడిదారులతో ఒప్పందం చేసుకున్న తర్వాత, తదుపరి అధికారంలోకి వచ్చే ప్రభుత్వం రాజకీయ కారణాలతో వాటిని ఏకపక్షంగా మార్చుకుండా చట్టపరమైన నిబంధనలు రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మార్పుల ప్రభావం పారిశ్రామిక ప్రాజెక్టులపై పడకుండా, పెట్టుబడిదారుల హక్కులకు భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెట్టుబడిదారులు తమ మూలధనాన్ని రాష్ట్రంలో పెట్టిన తర్వాత ప్రభుత్వ విధానాలపై అనిశ్చితి ఉండకూడదని పేర్కొన్నారు.**రాయితీల చెల్లింపులకు ఎస్క్రో ఖాతాలు** పరిశ్రమలకు ప్రభుత్వం ప్రకటించే రాయితీలు, ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా ఎస్క్రో ఖాతాల విధానాన్ని అమలు చేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. అర్హత కలిగిన పరిశ్రమలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలను నిర్దిష్ట గడువులోగా నేరుగా అందించేలా వ్యవస్థను రూపొందిస్తున్నామని చెప్పారు. రాయితీల కోసం పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విధానం వల్ల చెల్లింపుల్లో పారదర్శకత పెరగడంతో పాటు పెట్టుబడిదారులకు ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు.**పెట్టుబడుల సాధనతో పాటు అమలుపైనా దృష్టి** రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం మాత్రమే కాకుండా, కుదుర్చుకున్న ఒప్పందాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికీ ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూముల కేటాయింపు, అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచుతున్నామని చెప్పారు. పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే ప్రక్రియను సరళీకరించి, నిర్దిష్ట సమయంలో పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గతంలో కుదిరిన ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా వాస్తవ రూపం దాల్చేలా ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని తెలిపారు.**భవిష్యత్తు రంగాలపై ప్రత్యేక దృష్టి** రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు అరుదైన ఖనిజాలు, ఉక్కు, సౌర విద్యుత్తు, బ్యాటరీల తయారీ, రక్షణ, అంతరిక్షం, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధ, క్వాంటమ్ సాంకేతికత, గ్రీన్ హైడ్రోజన్, సముద్ర ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు దేశీయ, విదేశీ సంస్థలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న తీరప్రాంతం, ఓడరేవులు, రవాణా సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు పారిశ్రామికాభివృద్ధికి అనుకూలమని పేర్కొన్నారు.

నీటి లభ్యతతో పారిశ్రామికాభివృద్ధిరాష్ట్రంలో వ్యవసాయం, పరిశ్రమలు, పట్టణాల అభివృద్ధికి నీటి లభ్యత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. గోదావరి జలాలను వివిధ ప్రాంతాలకు తరలించడం, నదుల అనుసంధానం ద్వారా సాగు, తాగునీటితో పాటు పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాకు గ్రిడ్ ఉన్నట్లుగానే నీటి సరఫరాకు కూడా వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఉందన్నారు. నీటి వనరుల సమర్థ వినియోగంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంచడం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించడం, ఒప్పందాల అమలుకు చట్టబద్ధమైన భద్రత కల్పించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రముఖ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎంఒయులు ఆచరణలోకి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన సీఐఐ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 2024 జూన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రూ.32 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం విశేషమన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఎదురైన ఇబ్బందులను అధిగమిస్తూ ఏపీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పోర్టులు, విమానాశ్రయాలు, ఎలక్ట్రానిక్స్, అంతరిక్ష, రక్షణ, పర్యాటక రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పాలన, పౌర సేవల్లో కృత్రిమ మేధ వినియోగాన్ని అభినందించారు.**ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలకు విశ్వాసం**సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడం ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారని తెలిపారు.**రూ.32 లక్షల కోట్ల పెట్టుబడులు ఆచరణ దిశగా**ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పునరుద్ధరించామని, భోగాపురం విమానాశ్రయం, రైల్వే జోన్ వంటి కీలక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యమన్నారు. 2024 నుంచి వచ్చిన 714 ఎంఒయూల ప్రతిపాదనల్లో 522 ఆచరణ దిశగా ఉన్నాయని వెల్లడించారు. కియా సంస్థ అదనంగా రెండు లక్షల కార్ల తయారీ కోసం రూ.18,878 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చిందని, రిలయన్స్ రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుందని తెలిపారు.**రెండో రోజు 12 ఒప్పందాలు**సదస్సు రెండో రోజైన శుక్రవారం వివిధ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంతో 12 ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వీటి ద్వారా రూ.1,41,585 కోట్ల పెట్టుబడులు, 10,919 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. జిందాల్ గ్రూప్ కందుకూరులో రూ.15 వేల కోట్లతో మైనింగ్ కార్యకలాపాలు చేపట్టనుంది. అగ్నికుల్ కాస్మోస్ తిరుపతిలో డేటా కేంద్రం, రాకెట్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయనుంది. గ్రీన్ జెన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాయి. డిక్సన్ టెక్నాలజీస్, ఎయిర్‌ట్రంక్-జేసీకే ఇన్‌ఫ్రా, కాకినాడ సీపోర్ట్స్ తదితర సంస్థలు కూడా వివిధ ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, కె. రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, సీఐఐ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

రూ.3 లక్షల కోట్లతో ఏపీలో రహదారుల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నిర్మిస్తున్న బెంగళూరుకడపవిజయవాడ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌ను 2027 డిసెంబరు నాటికి అందుబాటులోకి తెస్తామని తెలిపారు. రూ.16 వేల కోట్లతో చేపట్టిన రాయ్‌పూర్‌విశాఖపట్నం కారిడార్ 2027 నాటికి పూర్తవుతుందని పేర్కొన్నారు.

దీంతో ప్రయాణ సమయం 13 గంటల నుంచి ఐదు గంటలకు తగ్గుతుందన్నారు. హైదరాబాద్‌విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి ని రూ.12 వేల కోట్లతో ఆరు వరుసలుగా విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించా రు. ఖరగ్‌పూర్‌విశాఖపట్నం అమరావతి కారిడార్‌కు రూ.71 వేల కోట్లు, అమరావతి చుట్టూ 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ.32 వేల కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.

ఘనంగా జాతీయ క్రీడా పురస్కారాల ప్రదానం

(మొదటి పేజీ తరువాయి)

మహిళల ప్రపంచకప్ విజేత దివ్య దేశ్‌ముఖ్ అర్జున అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. వీరితో పాటు అథ్లెట్ మహమ్మద్ అజ్మల్, బాక్సర్ నరేందర్, చెస్ క్రీడాకారుడు విదిత్ గుజరాతి, హాకీ క్రీడాకారులు లాల్రెమ్సియామి, రాజ్‌కుమార్ పాల్ పురస్కారాలు అందుకున్నారు.

సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు యెషయా అరుమైనియాగంకు అర్జున అవార్డు (జీవితకాల సాఫల్యం) ప్రదానం చేశారు. అథ్లెటిక్స్ కోచ్ పర్వీర్ సింగ్, బాక్సింగ్ కోచ్‌లు ఛోటే లాల్ యాదవ్, ధర్మేంద్ర సింగ్ యాదవ్, షూటింగ్ కోచ్ నేహా నందకుమార్ చవాన్, రెజ్లింగ్ కోచ్ వీరేంద్ర కుమార్‌లకు ద్రోణాచార్య అవార్డులు అందజేశారు. టెన్జింగ్ నార్గే జాతీయ సాహస పురస్కారం, పుణెలోని ఆర్మీ పారాలింపిక్ నోడ్‌కు రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కారం ప్రదానం చేశారు.ఈ ఏడాది ఆగస్టు 18న అవార్డు గ్రహీతల తుది జాబితాను ప్రకటించగా, వాయిదా పడిన పురస్కారాల ప్రదానోత్సవం తాజాగా నిర్వహించారు.

తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నగారా

అమరావతి,నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం తొలి విడత షెడ్యూల్ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనుండగా, తొలి విడత పోలింగ్ నవంబర్ 26న జరగనుంది. ఈ విడతలో 26 జిల్లాల్లోని 201 మండలాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నామినేషన్ల స్వీకరణ ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు కొనసాగనుంది. 18న నామినేషన్ల పరిశీలన, 19న తిరస్కరణకు గురైన నామినేషన్లపై అప్పీళ్ల స్వీకరణ, 20న అప్పీళ్ల పరిష్కారం చేపడతారు. 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అనంతరం తుది అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు.తొలి విడతలో 3,967 సర్పంచ్, 40,012 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తిరుపతి జిల్లాలో అత్యధికంగా 404 సర్పంచ్, 3,684 వార్డు స్థానాలకు, తూర్పుగోదావరి జిల్లాలో అత్యల్పంగా 51 సర్పంచ్, 634 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో తొలి విడత ఎన్నికలు జరగవు.**ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలు** గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌తో పాటు అన్ని వార్డుల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైతే ప్రభుత్వం ప్రోత్సాహక నిధులు అందించనుంది. 5 వేల వరకు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.15 లక్షలు, 5,001 నుంచి 10 వేల జనాభా ఉన్న పంచాయతీలకు రూ.25 లక్షలు, 10 వేలకు పైబడిన జనాభా ఉన్న పంచాయతీలకు రూ.50 లక్షలు అందించనుంది. ఈ నిధులను గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాల్సి ఉంటుంది.

మోదీతో బహిరంగ చర్చకు రాహుల్ సవాల్

(మొదటి పేజీ తరువాయి)

తనతో ముఖాముఖి బహిరంగ చర్చకు రావాలని రాహుల్ మరోసారి సవాల్ విసిరారు. విదేశీ శక్తుల నియంత్రణలో ఎవరు ఉన్నారు? దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నది ఎవరు? అనే విషయాలు చర్చలో తేలుతాయని అన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని, ప్రధాని తనకు నచ్చిన వేదికను, న్యాయనిర్ణేతను ఎంపిక చేసుకోవచ్చని సూచించారు. టెలిప్రాంప్టర్ సహాయంతోనైనా చర్చకు రావచ్చని వ్యాఖ్యానించారు.పార్లమెంట్‌లో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, పలు కీలక అంశాలపై మాట్లాడుతున్న సమయంలో మైక్ నిలిపివేస్తున్నారని రాహుల్ విమర్శించారు. అందుకే ప్రజల సమక్షంలో నేరుగా చర్చ జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తనతో చర్చకు వస్తే ప్రధాని రాజకీయ భవిష్యత్తు ముగుస్తుందని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలను బీజేపీ నేతలు ఖండించారు. కేరళ బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ ఈ వ్యాఖ్యలను ఎద్దేవా చేశారు. రాహుల్ ఫోన్‌ను ట్యాప్ చేయాల్సిన ఆసక్తి ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు. అయితే, తన ఫోన్ ట్యాపింగ్ అవుతోందన్న ఆరోపణలకు రాహుల్ ఈ సందర్భంగా ఎలాంటి సాంకేతిక ఆధారాలను బహిరంగంగా వెల్లడించలేదు.

మురసు తుపాను నష్టం రూ.2,484 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో జరిగిన నష్టం, ప్రభుత్వం చేపట్టిన సహాయక, పునరుద్ధరణ చర్యలను ప్రఖర్ జైన్ వివరించారు.మురసు తుపాను ప్రభావంతో ప్రకాశం, బాపట్ల, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లోని 106 మండలాలు, 315 గ్రామాల్లో 1,93,769 మంది ప్రజలు ప్రభావితమయ్యారని తెలిపారు. బాధితుల కోసం 536 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి 31,080 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 3,066 మంది గర్భిణులను ఆసుపత్రులకు తరలించడంతో పాటు 253 వైద్య శిబిరాలు నిర్వహించినట్లు చెప్పారు. సహాయక చర్యల్లో 13 ఎన్‌డీఆర్ఎఫ్, 11 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొన్నాయని వివరించారు.తుపాను కారణంగా సుమారు 1.86 లక్షల మంది రైతులకు చెందిన 1.43 లక్షల హెక్టార్లలో సాధారణ పంటలు, 6,756 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. 3,859 ఇళ్లు, 1,385 కిలోమీటర్ల రహదారులు నష్టపోయాయని వెల్లడించారు. శాఖల వారీగా చూస్తే రోడ్లు, భవనాల శాఖకు రూ.889 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.875 కోట్లు, ఉద్యానవన శాఖకు రూ.337 కోట్లు, నీటిపారుదల శాఖకు రూ.136 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.119 కోట్లు, విద్యుత్ శాఖకు రూ.54 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు.అనంతరం కేంద్ర బృందం సభ్యులు రెండు బృందాలుగా విడిపోయి బాపట్ల, ఏలూరు జిల్లాల్లో తుపాను ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. శనివారం పల్నాడు, తూర్పుగోదావరి జిల్లాల్లో పర్యటించి నష్టాన్ని పరిశీలించనున్నారు.

అస్సాంలో ఘోర రోడ్డు ప్రమాదం..

గువాహటి,నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): అస్సాంలోని కజిరంగా సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి 715పై మినీ బస్సు, ఎదురుగా వస్తున్న కంటైనర్ ట్రక్కును ఢీకొనడంతో 23 మంది మృతి చెందగా, మరో ఏడుగురు గాయపడ్డారు. మృతుల్లో కళాశాల, పాఠశాల విద్యార్థులు ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.శుక్రవారం బొకాఖాట్ నుంచి నాగావ్ వైపు వెళ్తున్న మినీ బస్సు రంగాజన్ సమీపంలో కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బస్సు పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఘటనాస్థలంలోనే 15 మంది ప్రాణాలు కోల్పోగా, ఆసుపత్రికి తరలించే క్రమంలో మరికొందరు మృతి చెందారు. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉన్నవారిని జోర్హాట్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు.ప్రాథమిక దర్యాప్తులో మినీ బస్సు అతివేగమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

పర్యాటక పెట్టుబడులకు ఏపీ అనువైన గమ్యం

- రూ.7,287 కోట్ల పెట్టుబడులు.. 46,853 మందికి ఉపాధి



విశాఖ, నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగానికి అపార అవకాశాలున్నాయని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. విశాఖలో జరుగుతున్న 31వ సిఐఐ భాగస్వామ్య సదస్సులో రెండో రోజు ఆయన మాట్లాడుతూ.. పెట్టుబడి దారులకు ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని తెలిపారు.సదస్సులో పర్యాటక రంగానికి సంబంధించి రూ.860 కోట్ల విలువైన 10 ప్రాజెక్టులకు ఎంఒయులు, రూ.336 కోట్ల విలువైన రెండు ప్రాజెక్టులకు ప్రభుత్వ ఉత్తర్వుల మార్పిడి జరిగింది. హోటళ్లు, రిసార్టులు, సమావేశ కేంద్రాల ఏర్పాటుకు కుప్పం, కర్నూలు, విజయనగరం, రాజమహేంద్రవరం, విశాఖ తదితర ప్రాంతాల్లో ఒప్పందాలు కుదిరాయి.గత రెండున్నరేళ్లలో పర్యాటక రంగంలో సుమారు రూ.20 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు మంత్రి వెల్లడించారు. ఐదు ప్రాంతీయ సదస్సులు, సిఐఐ సదస్సు ద్వారా మొత్తం 62 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా రూ.7,287.30 కోట్ల పెట్టుబడులు, 46,853 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించనుందని వివరించారు.

పునరుత్పాదక ఇంధన రంగంలో

ఏపీ కీలక కేంద్రం

- రూ.43,871 కోట్ల పెట్టుబడులు.. 4,700 మందికి ఉపాధి: కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



విశాఖ,నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక కేంద్రంగా ఎదుగుతోందని కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. విశాఖలో జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ రంగంలో కుదిరిన 17 అవగాహన ఒప్పందాలు, మూడు ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా రాష్ట్రానికి రూ.43,871 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, సుమారు 4,700 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.దేశంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 2012లో 123 గిగావాట్లు ఉండగా ప్రస్తుతం 270 గిగావాట్లకు పెరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 7.86 లక్షల ఇళ్లకు పైకప్పు సౌర విద్యుత్ సదుపాయం కల్పించినట్లు వెల్లడించారు. దేశంలో సౌర విద్యుత్ సామర్థ్యం 2014లో 2.8 గిగావాట్ల నుంచి ప్రస్తుతం 175 గిగావాట్లకు చేరిందన్నారు.దేశ విద్యుత్ స్థాపిత సామర్థ్యంలో శిలాజేతర ఇంధన వనరుల వాటా 55 శాతానికి పెరిగిందని, 2030 నాటికి 500 గిగావాట్ల కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పీఎం కుసుమ్-2 పథకం ద్వారా వ్యవసాయ పంపులకు సౌర విద్యుత్ సదుపాయాన్ని మరింత విస్తరిస్తామని తెలిపారు. విధానాల కొనసాగింపు, రాజకీయ స్థిరత్వం కారణంగా ఏపీ స్వచ్ఛ ఇంధన పెట్టుబడులకు అనుకూలంగా ఉందని ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి

- సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాలి వైసీపీ శ్రేణులకు సతీష్ రెడ్డి పిలుపు



వేంపల్లె నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్):ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్పి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జెడ్పీటీసీ ఎన్నికల్లో సాధించిన ఘన విజయం ద్వారా వైఎస్ జగన్మోహన్రెడ్డి పై ప్రజలకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నరన్నారు వేంపల్లి జెడ్పీటీసీ ఎన్నికల్లో లభించిన విజయ స్ఫూర్తితో రాబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లోనూ అదే తెగువ, పట్టుదల ప్రదర్శించి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డికి విజయాన్ని కానుకగా అందించాలన్నారు. పోలీసుల ఒత్తిళ్లు , ప్రత్యర్థుల ప్రలోభాలు, వివిధ ఇబ్బందులను ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన వేంపల్లి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా వచ్చి దౌర్జన్యాలకు పాల్పడతారనో, ఇబ్బందులకు గురిచేస్తారనో కార్యకర్తలు భయపడకూడదన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రత్యర్థులకు ఎదురొడ్డి నిలబడాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చోరీకి పాల్పడే వారికి అడ్డుకట్ట వేసేందుకు ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎం. రవికుమార్ రెడ్డి, షబ్బీర్ వలి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ భాష, రవిశంకర్గౌడ్, మాజీ కోఆప్షన్ నెంబర్ సాదక్ వల్లి, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి నిస్సార్ భాష, జడ్పిటిసి వెంకట శివమ్మ, మాజీ వైస్ ఎంపీపీ బాబా షరీఫ్, మాజీ ఎంపీటీసీ రాజకుమార్, నాయకులు రామచంద్రారెడ్డి, సుధాకర్, భారతి, సల్మా, తదితరులు పాల్గొన్నారు

వడ్డీ భారంతో ఆర్థికంగా చితికిపోతున్న డ్వాక్రా సంఘాలు

- పెండింగ్లో ఉన్న సున్నా వడ్డీ బకాయిలు వెంటనే చెల్లించాలి: డాక్టర్ తులసిరెడ్డి



వేంపల్లె, నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): వడ్డీ భారంతో డ్వాక్రా మహిళలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సున్నా వడ్డీ పథకం కింద పెండింగ్లో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం పావలా వడ్డీ పథకాన్ని, 2012లో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం సున్నా వడ్డీ పథకాన్ని ప్రారంభించాయని గుర్తుచేశారు. అనంతరం నిలిచిపోయిన ఈ పథకాన్ని 2020లో జగన్ ప్రభుత్వం పునఃప్రారంభించిందన్నారు.2024 ఎన్నికల సమయంలో ఒక్కో డ్వాక్రా సంఘానికి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చాక పథకాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. 2023-24 నుంచి 2026-27 వరకు పెండింగ్లో ఉన్న వడ్డీ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం మహిళలు బ్యాంకులకు 12 నుంచి 13 శాతం వడ్డీ చెల్లిస్తూ ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, మల్లెం విజయ్ భాస్కర్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, చాగలేటి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిని పొదుపుగా వాడుకోండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి



కర్నూలు నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): వర్షాభావం తక్కువ ఉన్న కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఈ సందర్భంగా ప్రకటన వెలువడింది. కర్నూలు జిల్లాలో ఎల్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ఎస్ మరియు ఇతర కాలువల ద్వారా మనకు కేటాయించిన నీటిని ప్రణాళిక ప్రకారం వేసవి నిల్వ నీటి ట్యాంకుల్లో నింపడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఈ ట్యాంకుల్లో నిల్వ ఉన్న నీటిని రాబోయే జూన్ నెల వరకు గ్రామీణ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంది అని తెలిపారు.ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావం కారణంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో నీటి లభ్యత తగ్గింది. కాబట్టి ప్రజలందరూ అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలి అన్ని సూచించారు.రాబోయే జూన్ నెల వరకు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలందరూ సహకరించి, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కర్నూలు జిల్లా కలెక్టర్ తరపున విజ్ఞప్తి చేశారు.

ఆకుతోటపల్లి టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా రాగే మురళీమోహన్



అనంతపురం నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): రూరల్ మండల పరిధిలోని ఆకుతోటపల్లి టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా రాగే మురళీమోహన్ ని ఎంపిక చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆకుతోటపల్లి గ్రామ నాయకులు అందరిని పిలిపించి ఏకగ్రీవంగా మురళీమోహన్ ను సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. టిడిపి సీనియర్ నాయకుడుగా ప్రస్తుతం క్లస్టర్ ఇన్చార్జిగా కొనసాగుతున్న రాగే మురళీమోహన్ కురుబ సామాజిక వర్గానికి చెందినవాడు. గ్రామంలో కురుబ సామాజిక వర్గం బలంగా ఉంది. సౌమ్యుడిగా అందరితో కలిసి పోయేవాడిగా, గ్రామంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉండడంతో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. మంచి వ్యక్తిని ఎంపిక చేశారని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఓటు హక్కు వినియోగం కోసం 20 రకాల గుర్తింపు కార్డుల్లో మాత్రం ఏదో ఒకటి ఉండాల్సిందే

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఏ.సిరి.



కర్నూలు నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): ఓటర్ స్లిప్ ఉన్నా, లేకపోయినా సరే, కానీ 20 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి మాత్రం ఉండాల్సిందే అని, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల సంఘం సూచించిన క్రింది 20 రకాల ఫొటో గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ కేంద్రంలో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఏ. సిరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆధార్ కార్డు, పాస్పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన పాన్ కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ లిమిటెడ్ కంపెనీలు తమ ఉద్యోగులకు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులు, ఫొటోతో కూడిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్, మాజీ సైనికుల పెన్షన్ పుస్తకం, వృద్ధాప్య, వితంతు పెన్షన్ పత్రాలు, ఫొటోతో కూడిన పట్టాదారు పాస్బుక్లు, రిజిస్టర్డ్ ఆస్తి పత్రాలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, పోస్టాఫీసులు, అపకోబ్, డీసీసీబీ లు జారీ చేసిన ఫొటో పాస్బుక్లు, కిసాన్ పాస్బుక్లు, బ్యాంకులు జారీ చేసిన ఫొటోతో కూడిన ఏటీఎం కార్డులు, ఫొటోతో కూడిన రేషన్ కార్డులు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ కింద అర్జీ జారీ చేసిన స్మార్ట్ కార్డులు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, సంబంధిత అధికార సంస్థ జారీ చేసిన ఫొటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ ధ్రువీకరణ పత్రాలు, ఫొటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డులు, ఫొటోతో కూడిన ఆయుధ లైసెన్సులు, సంబంధిత అధికారి జారీ చేసిన ఫొటోతో కూడిన దివ్యాంగ ధ్రువీకరణ పత్రం, బార్ కౌన్సిళ్లు జారీ చేసిన ఫొటోతో కూడిన సభ్యత్వ కార్డులు, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేసిన ఫొటోతో కూడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శాసనసభ, శాసనమండలి సచివాలయాలు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులు, ఎంపీలకు లోక్సభ, రాజ్యసభ సచివాలయాలు జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

పంచాయతీ ఎన్నికల నైనా ప్రజాస్వామ్య బద్ధంగా జరపండి

- అధికారులకు విజ్ఞప్తి చేసిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు,నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): రాష్ట్రంలో మూడు విడుదలగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలనైనా ప్రజాస్వామ్య బద్ధంగా జరిగేలా అధికారులు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో పోటీ చేసే వారికి స్వేచ్ఛగా అవకాశం కల్పించాలని ప్రజలు తమకు నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశాన్ని కల్పించాలని ఆయన కోరారు. గత స్థానిక సంస్థలు, ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా ఎదురైన ఇబ్బందులు, దాడులు మళ్లీ చోటుచేసుకోకుండా ఎన్నికల అధికారులు, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గత ఎన్నికల్లో ప్రతిపక్ష అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు కూడా అనేక అడ్డంకులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో లాఠీచార్జీలు, రాళ్ల దాడులు జరిగాయని, అధికార యంత్రాంగం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించిందని విమర్శించారు. అధికారుల సహకారంతోనే కూటమి నాయకులు దాడులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఈసారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఏర్పడే రాజకీయ విభేదాలు ఘర్షణలకు దారితీయకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసులను కోరారు. ఓటు విలువను గుర్తించకుండా డబ్బులకు ఓటు అమ్ముకునే ప్రజలను చైతన్యపరచాలా, ఓట్లు కొనుగోలు చేసే నాయకుల్లో మార్పు తీసుకురావాలా, లేక ఓటు హక్కు వినియోగానికి అడ్డంకులు సృష్టించే అధికార యంత్రాంగాన్ని మార్చాలా అన్నది మేధావులు ఆలోచించాలని అన్నారు.ఎంపీటీసీ ఎన్నికల్లో జరిగినట్లు నామినేషన్ పత్రాలను ధ్వంసం చేయడం, నామినేషన్లు వేసేందుకు వెళ్లే అభ్యర్థులపై లాఠీచార్జీలు చేయడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడకుండా చూడాలని పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు. ఇటువంటి చర్యలకు సహకరించే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో తమ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దింపుతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్తో పాటు బిసి నాయకులు కంభం వెంకటేశ్వర్లు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు పక్కా ప్రణాళిక..నాలుగు క్లస్టర్ల ఏర్పాటు.!

నామినేషన్ల స్వీకరణకు అధికార యంత్రాంగం సిద్ధం

ప్రశాంత,నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు

ఎంపీడీఓ శారదమ్మ ఆదేశాలు



వేముల నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వేముల మండలంలో అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఎంపీడీఓ ఎం.శారదమ్మ అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలు2026 నేపథ్యంలో శుక్రవారం వేముల మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేముల మండలంలో నామినేషన్ల స్వీకరణకు నాలుగు క్లస్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో "వేల్పుల క్లస్టర్ పరిధిలో వేల్పుల, కేకే కొట్టాల, మీదిపెంట గ్రామాలను చేర్చగా, చాగలేరు క్లస్టర్ పరిధిలో చాగలేరు, దుగ్గన్నగారిపల్లి, కొండ్రెడ్డిపల్లి, నల్లచెరువుపల్లి గ్రామాలను కేటాయించినట్లు వివరించారు. అదేవిధంగా వేముల క్లస్టర్ పరిధిలో వేముల, వి.కొత్తపల్లి, మొబ్బుచింతలపల్లి, గొందిపల్లి, పెండ్లూరు గ్రామాలు, గొల్లలగూడూరు క్లస్టర్ పరిధిలో గొల్లలగూడూరు, పెద్దజుటూరు, చింతలజుటూరు, పెర్నపాడు" గ్రామాలను చేర్చినట్లు వెల్లడించారు .రాబోయే ఎన్నికల నిర్వహణలో అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎన్నికల సంఘం జారీ చేసే మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, త్రీపిన్ ప్లగులు, ఫర్నిచర్, ర్యాంపులు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.అలాగే గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీఓ, పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ కార్యదర్శులు, ఇంజినీర్ సహాయకులు, సంక్షేమ సహాయకులు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కియా పరిశ్రమ విస్తరణతో అభివృద్ధి, 12 వేల మందికి ఉద్యోగాలు: మంత్రి ఎస్. సవిత హర్షం



అమరావతి, నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): పెనుకొండలో కియా కార్ల పరిశ్రమ విస్తరణతో ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభించడంతో పాటు 12 వేల మందికి పైగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు.విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో కియా సంస్థతో కూటమి ప్రభుత్వం విస్తరణ ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో రూ.17 వేల కోట్ల పెట్టుబడితో రెండు లక్షల కార్ల ఉత్పత్తి లక్ష్యంగా ఈ ఒప్పందం కుదిరిందని వెల్లడించారు.కియా పరిశ్రమ రాకతో ఇప్పటికే పెనుకొండ రూపురేఖలు మారాయని, విస్తరణతో చుట్టుపక్కల గ్రామాల్లోనూ మౌలిక వసతులు మెరుగుపడతాయని పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమ ఏర్పాటు ద్వారా 13 వేల మందికి పైగా ఉపాధి లభించిందని, తాజా విస్తరణతో మరో 12 వేల మందికి అవకాశాలు రానున్నాయని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తూ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్తో పాటు కియా యాజమాన్యానికి మంత్రి సవిత కృతజ్ఞతలు తెలిపారు.

కాల్పుల గాయాలు.. కాలు తొలగింపు..

ఇప్పుడు ప్రాణాలకే ముప్పు

● కాల్పుల గాయాలు.. కాలు తొలగింపు.. ఇప్పుడు ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డ ● హేమంత్‌కు వరుస ముప్పులు.. ప్రాణాంతకంగా మారిన పల్మనరీ ఎంబాలిజం ● ఒక కాలు పోయింది.. ఇప్పుడు ప్రాణాలకే ప్రమాదం ● బుల్లెట్ గాయాల నుంచి కోలుకోకముందే మరో ప్రాణాంతక సమస్య ● హేమంత్‌ను వెంటాడుతున్న మృత్యువు.. కర్నూలుకు తరలింపు ● 13 రోజులుగా ఆసుపత్రిలోనే.. హేమంత్‌ను కుదిపేస్తున్న అనారోగ్య సమస్యలు ● కాల్పుల దెబ్బకు కాలు కోల్పోయిన నిందితుడు.. ఇప్పుడు ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డ

అనంతపురం,నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): రాప్తాడులో బాలికపై ఎలక్ట్రికల్ రంపంతో దాడి చేసిన కేసులో నిందితుడు హేమంత్ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. ఇప్పటికే పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడి, కుడికాలును కోల్పోయిన హేమంత్‌ను తాజాగా మరో ప్రాణాంతక ఆరోగ్య సమస్య వెంటాడుతోంది. ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టే పల్మనరీ ఎంబాలిజం సమస్య బయటపడటంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు రెఫర్ చేశారు.

13 రోజులుగా ఆసుపత్రిలోనే చికిత్స

పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన హేమంత్‌కు గత 13 రోజులుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. బుల్లెట్ గాయాల కారణంగా కుడికా లులో తీవ్ర సమస్యలు తలెత్తి, రక్తప్రసరణ దెబ్బతిన డంతో కాలు కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో వై ద్యులు తప్పనిసరి పరిస్థితుల్లో కుడికాలును తొలగించారు.

మరో ముప్పుగా పల్మనరీ ఎంబాలిజం

ఇదిలా ఉండగా, రెండు రోజుల క్రితం హేమంత్‌కు అకస్మాత్తుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడింది. ఈ క్రమంలో మంచం మీద నుంచి కిందపడిపోయాడు. దీంతో వైద్యులు సిటీ స్కాన్ నిర్వహించగా ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టినట్లు గుర్తించారు. వైద్య పరిభాషలో దీనిని పల్మనరీ ఎంబాలిజం అంటారు.

ప్రాణాంతక సమస్యగా వైద్యుల ఆందోళన





అత్యంత హై సెక్యూరిటీ భద్రత మధ్య హేమంత్‌ను తరలిస్తున్న పోలీసులు

పల్మనరీ ఎంబాలిజం ఒకటని వైద్య నిపుణులు చెబుతు న్నారు. శరీరంలోని రక్తనాళాల్లో ఏర్పడిన రక్తపు గడ్డలు ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలను అడ్డుకోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. సకాలంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయం కూడా సంభవించే ప్రమాదం ఉంది.ఇప్పటికే పోలీసుల కాల్పుల గాయాలు, కుడికాలు తొలగింపు వంటి పరిణామాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న హేమంత్‌కు తాజాగా పల్మనరీ ఎంబాలిజం నిర్ధారణ కావడంతో వైద్యులు మెరుగైన చికిత్స కోసం శస్త్రచికిత్సల అనంతరం తలెత్తే తీవ్రమైన సమస్యల్లో కర్నూలుకు తరలించాలని నిర్ణయించారు.

నామినేషన్లకు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ కేసులు: ఎస్ఐ హారిక హెచ్చరిక



సిద్ధవటం,నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సిద్ధవటం ఎస్ఐ హారిక హెచ్చరించారు. శుక్రవారం సిద్ధవటం పోలీస్‌స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలు, డీఎస్పీ వెంకట రామయ్య సూచనల మేరకు నవంబర్ 15, 16, 17 తేదీల్లో మండలంలోని 18 గ్రామాల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద అనవసరంగా గుమిగూడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సెక్షన్ 144, 30 పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేసేందుకు అనవసరమైన గుంపులతో కాకుండా అవసరమైన వారితో మాత్రమే క్లస్టర్ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే ఎలాంటి మినహాయింపు లేకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ స్పష్టం చేశారు.

కాకినాడ నగరపాలక సంస్థ, పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఈ నెల 26న పోలింగ్.. 30న ఓట్ల లెక్కింపు



కాకినాడ, నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): కాకినాడ నగరపాలక సంస్థ, గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని 66 వార్డులకు 306 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 14 నుంచి 16 వరకు నామినేషన్ల స్వీకరణ, 17న పరిశీలన, 19న ఉపసంహరణ ఉంటాయని, 26న పోలింగ్, 30న రంగరాయ మెడికల్ కాలేజీలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని 385 గ్రామ పంచాయతీలకు గాను 379 పంచాయతీల్లో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటి విడత 26న 93, రెండో విడత 29న 149, మూడో విడత డిసెంబర్ 2న 137 పంచాయతీలకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి అనంతరం ఓట్ల లెక్కింపు చేపడతామని వివరించారు.ఎన్నికల్లో బెదిరింపులు, అల్లర్లు, నామినేషన్లకు ఆటంకాలు కలిగిస్తే ఫిర్యాదు చేసేందుకు 89788 45559 నంబర్‌తో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని అధిక శాతం పోలింగ్ నమోదుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఇండిపెండెంట్ అభ్యర్థికి ఇదేం కర్మ సామీ....?

● శింగనమల నియోజకవర్గం లో గెలిచినా ఓడినట్టేనా? ● ఓటమి ఒప్పుకుంటేనే ఇసుక లారీలు బయటకు వస్తాయా? ● 10 లారీలు బంధీ.. ఇండిపెండెంట్ అభ్యర్థి కన్నీటి గాథ ● రాజకీయ కక్షా? వ్యాపారానికి సంకెళ్లా? సలకం చెరువులో ఏం జరుగుతోంది? ● ప్రజల ఓట్లు ఒకవైపు.. రాజకీయ పెత్తనం మరోవైపు ● బ్యాట్ గుర్తు అభ్యర్థికి రాజకీయ సెగ.. పది వాహనాల పంచాయితీ ● ఓటమి ప్రకటనకు ఒత్తిళ్లా? రంగారెడ్డి ఆవేదన వెనుక అసలు కథేంటి? ● రాజకీయాల్లో పోటీ చేస్తే వ్యాపారం మూసుకోవాల్సిందేనా? ● సింగనమలలో రాజకీయ రచ్చ.. ఎమ్మెల్యేపై 500 మందితో ఫిర్యాదుకు రంగం సిద్ధం? ● ప్రెస్‌మీట్ పెడితేనే పది వాహనాలకు విముక్తి లభిస్తుందా?

శింగనమల, నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): రాజకీయాల్లో గెలుపోటములు సహజం. కానీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి ప్రజల మద్దతు పొందిన ఉల్లిగల్లు రంగారెడ్డి పరిస్థితి మాత్రం చర్చనీయాంశంగా మారింది. సింగనమల నియోజకవర్గం సలకం చెరువులో బ్యాట్ గుర్తుతో పోటీ చేసిన రంగారెడ్డి ప్రస్తుతం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.ప్రజలు ఓట్లు వేసి గెలిపించినా, కౌంటింగ్ కేంద్రంలో మాత్రం ఓటమి ఎదురైనట్లు ఆయన వర్గం ఆరోపిస్తోంది. అంతేకాకుండా తన రాజకీయ ఓటమిని బహిరంగంగా ప్రకటించాలంటూ ఒత్తిళ్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.



ఓటమి ఒప్పుకోవాలా.. ప్రెస్‌మీట్ పెట్టాలా?

గత మూడు రోజులుగా ఏం చేయాలో తెలియక ఉల్లిగల్లు రంగారెడ్డి తీవ్ర మనోవేదనకు గురవుతున్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు. ప్రెస్‌మీట్ పెట్టి తన ఓటమిని అంగీకరించాలని, విజయం అధికార పార్టీదేనని ప్రకటించాలని ఎవరు ఒత్తిడి చేస్తున్నారు? అసలు తెరవెనుక ఏం జరుగుతోంది? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చకు దారితీస్తున్నాయి.

రాజకీయాలకు వ్యాపారానికి లింకేంటి?

రాజకీయాల్లో పోటీ చేశామని వ్యాపారాలు కూడా చేసుకోకుండా అడ్డంకులు సృష్టిస్తారా? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. వ్యాపారానికి సంబంధించిన సుమారు పది ఇసుక వాహనాలు పది రోజులుగా పోలీస్‌స్టేషన్‌లోనే నిలిచిపోయాయని రంగారెడ్డి వర్గం ఆరోపిస్తోంది. తన రాజకీయ భవిష్యత్తు సంగతి పక్కనపెడితే, కనీసం వ్యాపారం చేసుకునేందుకు అయినా ఆ వాహనాలను విడుదల చేయాలని కోరుతున్నట్లు సమాచారం.

ఎమ్మెల్యేపై ఫిర్యాదుకు రంగం సిద్ధం?

ఈ వ్యవహారంపై అధికార పార్టీకి ఫిర్యాదు చేయడంతో పాటు, సుమారు 500 మందితో కలిసి ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసే ఆలోచనలో రంగారెడ్డి ఉన్నట్లు ఆయన వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాల్సి ఉంది.



ఇసుక వాహనాలు సీజ్ చేసిన దృశ్యాలు

శింగనమల రాజకీయాల్లో ఇదో కొత్త చర్చ

ఒకవైపు ఎన్నికల ఫలితాలపై అసంతృప్తి.. మరోవైపు వ్యాపార వాహనాల నిలిపివేత.. ఇంకోవైపు రాజకీయ ఒత్తిళ్ల ఆరోపణలు.. ఇలా సలకం చెరువు వ్యవహారం సింగనమల నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగా మారుతోంది. రాజకీయంగా ఓడిపోయినా వ్యాపారపరంగా బతకని వ్వరా? పది వాహనాల విడుదలకు రాజకీయ ఓటమి ప్రకటన తప్పనిసరా? ఈ ఆరోపణల్లో నిజమెంత? అధికారుల స్పందన ఏమిటి? అన్నది వేచి చూడాలి.



సుమారుగా పది రోజులు నుండీ ఓటమీ ఒప్పుకొని, ప్రెస్ మీట్ పెడితేనే ఈ వెహికల్స్ వదులుతారా అని భయపడుతున్న ఇండిపెండెంట్ అభ్యర్థి ఉల్లిగల్లు రంగారెడ్డి...?

29న లింగాలలో సర్పంచ్ ఎన్నికలు

లింగాల నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీలకు ఈనెల 29న ఎన్నికలు జరగనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబర్లకు పోటీ చేయుఅభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయుటకు మండల పరిధిలో 5 క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పార్నపల్లి గ్రామంలో కోమన్నాతల, తాతిరెడ్డిపల్లి, వెలిదండ్ల, కర్ణపాపాయి పల్లి, పార్నపల్లి గ్రామాలకు చెందిన వారు, మురారిచింతల క్లస్టర్ లో అంబకపల్లి, గుణకణపల్లి, రామట్లపల్లి, మురారిచింల గ్రామాల వారు, లింగాలలో లోపట్నాతల, ఇప్పట్ల, లింగాలకు చెందినవారు, బోనాల గ్రామంలో అంకేవానిపల్లి, కామసముద్రం, బోనాలగ్రామాలకు చెందినవారు, పెద్దకూడాల గ్రామంలో చిన్నకుడాల,అక్కులుగారిపల్లి, పెద్దకుడాల, దొండ్లవాగు గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు మెంబర్లకు పోటీ చేయువారు నామినేషన్లు దాఖలు చేయవలెనని తెలిపారు. ఈ నెల 18,19,20 ఈ మూడు రోజుల్లో ఆయా గ్రామాలకు చెందిన వారు సంబంధిత క్లస్టర్లలో నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. ఈనెల 24వ తేదీ నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం సర్పంచ్, వార్డు మెంబర్లగా బరిలో నిలిచిన అర్హులైన వారికి సాయంత్రం ఐదు గంటల లోపు ఎన్నికల గుర్తులు కూడా కేటాయించడం జరుగుతుందన్నారు. ఈనెల 29వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఆయా గ్రామాలలో పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ అనంతరం అదేరోజు ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలను ప్రకటించి,గెలిచిన సర్పంచ్, వార్డు మెంబర్లును కూడా ప్రకటించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మోటకట్ల హైస్కూల్‌లో విస్తృతంగా స్కౌట్ అండ్ గైడ్ సభ్యత్వ నమోదు

- స్కౌట్ మాస్టర్ నరసింహులు, గైడ్ కెప్టెన్ పద్మావతి వెల్లడి

రాయచోటి నవంబర్ 13(నేటి మినిట్ టు మినిట్): భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కౌట్ అండ్ గైడ్ వీక్2026 వేడుకల్లో భాగంగా శుక్రవారం మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విస్తృతంగా స్కౌట్ అండ్ గైడ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల స్కౌట్ మాస్టర్ నరసింహులు, గైడ్ కెప్టెన్ పద్మావతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు స్కౌటింగ్ అండ్ గైడింగ్ ఉద్యమం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, సమయపాలన, సామాజిక బాధ్యత వంటి సుగుణాలను అలవర్చుకోవడానికి ఈ ఉద్యమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.అనంతరం విద్యార్థులు పాఠశాల పరిసర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తూ తల్లిదండ్రులకు స్కౌటింగ్ అండ్ గైడింగ్ కార్యక్రమాల ప్రాధాన్యతను తెలియజేశారు. తమ పిల్లలను స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేర్పించాలని కోరారు. “ప్రతి స్కౌట్, ప్రతి గైడ్ కనీసం ఒక కొత్త సభ్యుడిని చేర్పించాలి” అనే నినాదంతో సభ్యత్వ విస్తరణకు విద్యార్థులు చురుగ్గా కృషి చేశారు.స్కౌటింగ్ అండ్ గైడింగ్ ఉద్యమాన్ని గ్రామీణ ప్రాంతాల్లో మరింత బలోపేతం చేయడంతో పాటు, ఎక్కువ మంది విద్యార్థులకు సేవా దృక్పథం, క్రమశిక్షణ, నాయకత్వం, మానవతా విలువలను చేరువ చేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ నరసింహులు, గైడ్ కెప్టెన్ పద్మావతి, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

M/S SUNIL PUBLICATIONSPrinting Press (Name & Address)PrinterM/S SUNIL PUBLICATIONS D.NO.: 28-5-782, HOUSING BOARD COLONY, REVENUE WARD NO. 28, ANANTAPUR., ANDHRA PRADESH - 515001.